

అభివృద్ధే హ్యాట్రిక్ మంత్రం

- ప్రజలకు బీఆర్ఎస్‌యే భరోసా
- బ్యూరోక్రాట్‌లు చేయని పనులను పరిష్కరించాను
- నా గెలుపును ఎవరూ ఆపలేరు: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

భిన్న మతాలు, విభిన్న ప్రాంతాలతో పాటు గంజి తాగే కూలీల నుంచి బెంజిలో తిరిగే శ్రీమంతులకు చిరునామాగా ఉన్న కూకట్‌పల్లి ప్రాంతంలో భారతదేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలతో పాటు విదేశీయులకు కూడా ఇక్కడ స్థానం ఉంది. మినీ ఇండియాను తలపించే కూకట్‌పల్లి ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి 70 సంవత్సరాల చరిత్రను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తిరగరాశారు. అభివృద్ధే తన హ్యాట్రిక్ మంత్రంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రజలు అడగక ముందే అన్ని పనులు చేశానని.. అడిగేంత వరకు ఆరుసార్లు పాదయాత్ర నిర్వహించి అడిగి అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు ఈరోజు బీఆర్ఎస్‌కు భరోసా ఇవ్వటమే కాకుండా తన హ్యాట్రిక్ విజయానికి హారతి పలుకుతున్నారని ఆదివారం 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.



పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు హారతి ఇచ్చి తిలకం దిద్దుతున్న మహిళ

కూకట్‌పల్లి: అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి వందేళ్ల అభివృద్ధిని ప్రజల ముందు ఉంచానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టి నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లోనే ఉంటూ ప్రజల వద్దకే అభివృద్ధిని తీసుకువెళ్లాలనే లక్ష్యంతో 6వేల కిలోమీటర్లు ఆరుసార్లు పాదయాత్ర చేశానని అన్నారు. నమ్ముకున్న ప్రజల కోసం ఏ రోజు వెనుకడుగు వేయకుండా నమ్మి వెంట నడిచే కేడర్‌ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నానని అన్నారు. ప్రజలకు చేసిన మంచే హ్యాట్రిక్ విజయం సాధిస్తాననే భరోసా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

అభివృద్ధికి చిరునామాగా కూకట్‌పల్లి

నగర శివారు ప్రాంతంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కూకట్‌పల్లి ప్రాంతాన్ని అభివృద్ధికే చిరునామాగా మార్చటం ఎంతో గర్వంగా ఉంది. 9 సంవత్సరాల క్రితం నాలుగు లక్షల గ్యాలన్ల నీరుతో ఎంతో మంది మహిళలు దూర భారాలకు వెళ్లి మంచినీరు తెచ్చుకునేవారు. కంటి మీద కునుకు లేకుండా కుళాయిల కోసం ఎదురు చూసే ఆడపడుచులకు 46 లక్షల గ్యాలన్ల సామర్థ్యం గల రిజర్వాయర్‌లను విస్తరించటంతో పాటు 400 కిలోమీటర్ల త్రాగునీటి పైపులైన్లను పునరుద్ధరించారు. నిరుపేదలకు రూపాయికే మంచినీటి కనెక్షన్లు, అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా, నిత్యం దుర్గంధంతో ఆవాసం చేసే బస్తీలను సైతం అతి సుందరంగా తీర్చిదిద్దారు.

ట్రాఫిక్ ఫ్రీ సిటీగా కూకట్‌పల్లి...

రెండు దశాబ్దాల పాటు కూకట్‌పల్లి అంటేనే ట్రాఫిక్ టెర్రర్‌తో ప్రజలు హడలెత్తి పోయేవారు. ట్రాఫిక్ వలయంలో ఉన్న కూకట్‌పల్లిని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చేందుకు నాలుగు ఫ్లై ఓవర్లు నిర్మించారు. వర్షాకాలం వస్తే వాహనాల వరుస కిలోమీటర్ల దూరం వరకు ఉండే హైటెక్ సిటీలో అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించి ప్రజలను ఆదుకున్నారు. కేపీహెచ్‌బీ 7వ ఫేజులో రూ.40 కోట్లతో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బాలానగర్‌లో రూ.400 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కైత్లాపూర్ వద్ద రూ.116 కోట్లతో, ఫతేనగర్ నుంచి సనత్‌నగర్‌కు వెళ్లే బ్రిడ్జిని విస్తరించటంతో పాటు కేపీహెచ్‌బీ కాలనీలోని మలేషియా టౌన్‌షిప్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా నర్సాపూర్ చౌరస్తా నుంచి రూ.110 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు తయారు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో ఆ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతామని తెలిపారు.

ప్రజా సంక్షేమమే అభివృద్ధికి సంకేతం...

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అత్యధికంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. కూకట్‌పల్లిలో 42 వేల మందికి ఫించన్లు అందజేస్తున్నారు. 72వేల మందికి ఆహార భద్రతా కార్డులు ఇస్తున్నారు. 15 వేల మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం చేశామన్నారు. 5 వేల మందికి కేసీఆర్ కిట్‌లను అందజేశామని తెలిపారు. 6వేల మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశామని పేర్కొన్నారు. వెయ్యి మందికి పైగా దళిత బంధు, 6వందల మందికి బీసీ బంధు, 120మందికి మైనార్టీ బంధు ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఇదే విధంగా మరో ఏడాదిలో అర్హులైన బీసీలు, మైనార్టీలు, దళితులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటామన్నారు. సంక్షేమ పథకాలను ఇంకా ముందుకు తీసుకెళ్లి ప్రజలకు అండగా నిలబడతామని పేర్కొన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు 500మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇచ్చామని అన్నారు. రాబోయే 3నెలల్లో మరో 4 వేల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు నాలా పరివాహక ప్రాంతంలో నివాసం ఉండే వారికి కూడా ప్రత్యామ్నాయం చూపించామని తెలిపారు.

ఆరోగ్య సిటీగా కూకట్‌పల్లి....

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అత్యధికంగా నివాసం ఉండే కేపీహెచ్‌బీ ప్రాంతంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించాం. నియోజకవర్గంలో 3 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 18 బస్తీ దవాఖానాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఉచిత ఆరోగ్య పరీక్షలు చేస్తూ మందులు అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శ పాలనకు చిరునామాగా మారింది. కేసీఆర్ కిట్లు, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ మాతా శిశు మరణాల నివారణకు తెలంగాణ ప్రభుత్వం కంకణబద్ధులై పనిచేస్తుంది.

సుందర వనాలుగా చెరువులు...

కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులను సుందరీకరణ కోసం భారీ నిధులు కేటాయించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే రంగధాముని (ఐడీఎల్) చెరువు అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు తీసుకొచ్చామని.. ట్యాంక్ బండ్ తరహాలో ఐడీఎల్ రోడ్డును నిర్మించామన్నారు. అదే విధంగా హస్మత్‌పేట్ చెరువుకు రూ.20 కోట్లు వెచ్చించామని తెలిపారు. నల్ల చెరువు చుట్టూ ఉద్యానవనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాముని చెరువు, ముళ్లకత్వ చెరువు, ఖాజా కుంట, నల్ల చెరువు ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కోసం రూ.325కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ముంపు సమస్యలను తొలగించేందుకు భారీ నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని 4 ముంపు ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించామన్నారు. దీంతో 70ఏళ్లుగా వరద నీటిలో సావాసం చేస్తున్న ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందన్నారు.

విద్యాభివృద్ధి కోసం...

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రాయితీలు కేటాయిస్తూ వారిని విద్యలో ప్రోత్సాహిస్తూ ప్రతి సంవత్సరం సొంతంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 11 వేల మంది విద్యార్థులకు స్కూల్ కిట్‌లను అందజేస్తున్నామని తెలిపారు. 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు కూడా అందజేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునర్నిర్మాణం కోసం పూర్తి స్థాయిలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇప్పటికే 4 పాఠశాలలను నిర్మాణం చేపట్టామని చెప్పారు. మరో కొన్ని పాఠశాలల్లో పనులు నడుస్తున్నాయని నియోజకవర్గంలో కేజీ టు పీజీ విద్యను పేద ప్రజలకు అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

క్లుప్తంగా

దోమల వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ప్రతి ఆదివారం 10గంటలకు 10నిమిషాలు కార్యక్రమాన్ని పీజేఆర్‌నగర్ కాలనీ ఫేజ్–2లో నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణ, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన ర్యాలీలో ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నాటి పాత్రలను పూలకుండీలు, ప్లాస్టిక్ డ్రమ్ములు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమ కాటు ద్వారా మనకి డెంగీ, మలేరియా, చికూన్‌గన్యా, బోధకాలు, జ్వరాలు ప్రబలకే అవకాశం ఉందన్నారు. కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారు ఇచ్చే సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేత దొడ్ల రామకృష్ణగౌడ్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ డి. నరసింహులు, యాదగిరి, వాసుదేవరావు పాల్గొన్నారు.

వినాయక మండప ఏర్పాటుకు కర్ర పూజ

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌లో గత పది సంవత్సరాల నుంచి శ్రీ వర సిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండప నిర్మాణానికి కర్రపూజ చేశారు.

కూకట్‌పల్లి బీజేపీ అభ్యర్థిగా శ్రీకర్‌రావు దరఖాస్తు

మూసాపేట: సార్వత్రిక ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలంటూ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ జి. శ్రీకర్‌రావు ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకులకు అభ్యర్థిత్వ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు పర్యాయాలుగా డివిజన్ కార్పొరేటర్ పదవి కోసం ప్రయత్నం చేయగా కార్పొరేటర్ పదవి దక్కలేదన్నారు. గత 30 సంవత్సరాల నుంచి బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నానని అన్నారు. ఇప్పుడు కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుతున్న ప్రధాని మోదీ ప్రయత్నంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిద్దెల మల్లారెడ్డి, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం



పాదయాత్రలో భాగంగా పీజేఆర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు నేతృత్వంలో డివిజన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్పు కోసం పాదయాత్రను ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సురభి రవీందర్‌రావు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్పు కోసం బీజేపీ అనే నినాదం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు.

◆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వైఫల్యాలు, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు వివరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలు సుడిగుండంలా ఉన్నాయన్నారు. 9 వేల కోట్లతో అభివృద్ధి ఎమ్మెల్యే ఎక్కడ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, రామరాజు, బుచ్చిరెడ్డి, కుమార్ యాదవ్, ఆర్కే చారి, నర్సింహారెడ్డి, నర్సింగ్, నవీన్‌గౌడ్, మునిషా, స్వప్న, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం






విగ్రహ ప్రతిష్ఠ పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ తొమ్మిదవ ఫేజ్‌లోని శ్రీసిద్ధిబుద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 3వ రోజు ఉదయం నిత్య పూజలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడిగాంధీ, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం జరిగింది.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. శ్రీ సిద్ధిబుద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందన్నారు. ఒక దేవాలయం నిర్మిస్తే అది యుగయుగాలుగా భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా ఉండడమే కాకుండా హైందవ ధర్మాన్ని, శాంతిని కాపాడిన వారమవుతామన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంల శ్రీవిజయ గణపతి దేవాలయ కమిటీ, 9వ ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యనగర్ సమస్యలను పరిష్కరిస్తా



కాలనీవాసులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో ఆదివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిత్యనగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను పరిగణలోకి తీసుకొని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలో పాదయాత్ర చేపడుతున్నామని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. కాలనీవాసులు సమష్టిగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రావు, రాంబాబు, వెంకటేశ్వరరావు, గంధం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదర్‌నగర్ పరిసరాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఆదివారం ఎస్ఎంఆర్ వినయ్ ఫౌంటెన్ హెడ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైదర్‌నగర్‌తో పాటు వినయ్ ఫౌంటెన్ హెడ్ పరిసరాలు శరవేగంగా వృద్ధి చెందుతున్నాయని అక్కడ అవసరమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామన్నారు. సుమారు 12.5 కోట్లతో హైదర్‌నగర్, వినయ్ ఫౌంటెన్ పరిసరాల్లో పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భిక్షపతి, జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్, 3 ఏ బ్లాక్ ప్రతినిధులు సీహెచ్. రమేష్, సురేందర్ కుమార్, వంశీ, ఇతర కమిటీ మెంబర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఖోఖో, కబడ్డీ పోటీలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అండర్–14, 17 బాలబాలికలకు ఈనెల 11, 12వ తేదీల్లో ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ స్థాయి క్రీడలు ఫిరోజ్‌గూడలోని ఎన్ఎస్‌కేకే స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జోనల్ సెక్రటరీ సురేష్ తెలిపారు. 11వ తేదీన ఖోఖో, 12వ తేదీన కబడ్డీ పోటీలు ఉంటాయని తెలిపారు. స్కూల్ బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్‌నం 94414 59922లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

కారు పల్టీ

- గాయాలతో బయటపడ్డా ఇద్దరు
- తప్పిన ప్రమాదం



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ కాలనీలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయిన కారు పల్టీ ఢీకొట్టింది. ఆదివారం సాయంత్రం వివేకానందనగర్ కాలనీ చిత్తారమ్మ దేవాలయంకు వెళ్లే మూలమలుపులో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి అక్కడే మూల మలుపులో ఉన్న రాయినెక్కించి కారు పల్టీ కొట్టింది. కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వారికి చిన్నపాటి గాయాలు మాత్రమే అయ్యాయి. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కారు పల్టీ కొట్టడంతో కారులో ఉన్న వారికి పెద్ద పెను ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు.

ఏఎస్‌రాజునగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా 22 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం, సీసీ రోడ్లను, కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ., స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఏఎస్‌రాజునగర్‌కాలనీ అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పరచుకొని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కాలనీలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. కాలనీ వాసులు సీసీ కెమెరాల ఏర్పటుకు ముందుకు రావటం చాలా అభినందనీయమన్నా. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీఐలు రాజేందర్ గౌడ్, రమేష్ నాయక్, ఎస్ఐ రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, శ్రీలతరెడ్డి, నాయకులు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, రాయపరెడ్డి శ్రీనివాసరావు, జనార్దన్‌రెడ్డి, వీరరాఘవులు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో గొట్టిముక్కల వెంగళరావు, పల్లపు వేణు

మోతీనగర్: బీఆర్ఎస్, బీజేపీ కలయిక వల్ల దేశ, రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టీపీసీసీ సభ్యుడు, కూకట్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు పేర్కొన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ యూత్ అధ్యక్షుడు పల్లపు వేణు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు వంద మంది గొట్టిముక్కల వెంగళరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎండీ షఫీ ఉద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, నాయకులు ఎండీ సమీర్, ఎండీ జాయిన్, ఎండీ స్మైల్, ఎండీ నజీర్, ఎండీ అబ్బాస్, ఎండీ నబి, ఎండీ యూసుఫ్, ఎండీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఆదివారం ఆమె వర్ధంతిని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– కూకట్‌పల్లి



నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



మూసాపేట దోభీ ఘాట్‌లో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, గౌతమ్‌నగర్ రజక సంఘం నాయకులు



పర్వత్‌నగర్ చౌరస్తాలో..



మోతీనగర్ చౌరస్తాలో..



నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు